# 150th Birthday Celebrations of Mahatma Gandhi at Dravidian University

తేది:02.10.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో గాంధీ మహాత్ముని 150వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 8.45 గంటలకు వర్శిటీలోని నూతన పరిపాలనా భవనం ముందున్న గాంధీ విగ్రహానికి ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు, వారి సతీమణి ఆచార్య పి.బి.దేవకి గారు, రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్ గారు, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు వారు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ అహింసావాదంతో ఎన్నో పోరాటాల్లో పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ప్రధానకారకులు అయ్యారని, అలాంటి వ్యక్తి 150వ జయంతి ఉత్సవాలు ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహాత్మా గాంధి 150వ జయంతి జరుపుకునే సమయానికి ద్రావిడ విశ్వవిద్యాలయానికి దేశంలోనే 9వ స్వచ్ఛ క్యాంపస్ అవార్డు దక్కించుకోవడం ప్రత్యేకతతో కూడుకున్నదని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజం పట్ల అగాహన కలిగి దేశభక్తితో కలిసిమెలసి మెలగాలని ఈ సందర్భంగా కోరారు.







